

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్, కార్పొరేటర్ అమృత

ఆ తర్వాతే సీసీ రోడ్ల నిర్మాణం

నల్లకుంట, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణం పూర్తయిన తర్వాతనే సీసీ రోడ్ల పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం నల్లకుంట డివిజన్ డాక్టర్ చారి వీధిలో రూ.20 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ యాకర అమృతతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ ప్రశాంతి, ఏఈ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు అనిల్, లక్ష్మణ్, రమణానాయుడు, శేఖర్, బీజేపీ నాయకులు ఎం.మధుసూదన్‌యాదవ్, ఎం.మురళీయాదవ్, శ్రీనివాస్, జగన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోకు దెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్

గీత కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించాలి

బర్కత్‌పుర, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గీత కార్పొరేషన్‌ను తక్షణమే ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్ల నిధులను కేటాయించాలని మోకు దెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ మంత్రి పదవిని గౌడ కులస్తులకు కేటాయించాలని కోరారు. సోమవారం కాచిగూడలోని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సింహులుగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు పెరిగిపోయాయని, వీటిని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిద్ధిరాములుగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, ఏవీ బాలేషంగౌడ్, సురేష్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, అనంతుల రమేష్‌గౌడ్, రాగుల కిరణ్‌కుమార్‌గౌడ్, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంధన వనరులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సోలార్ విద్యుత్‌పై విస్తృత అవగాహన

బర్కత్‌పుర, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇంధన వనరుల వినియోగంతో భావితరాలకు మేలు జరుగుతుందని తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీఆర్ఈడీసీఓ) మేనేజర్ కె.పండరి అన్నారు. సోలార్ విద్యుత్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కె.పండరి మాట్లాడుతూ బొగ్గు వనరులు తగ్గిపోవడంతో సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తే కాలుష్యం తగ్గి భావితరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. హెచ్ఎం ఆదిత్య వరదరాజ్, ఉపాధ్యాయులు వాణి, మాధవి, పుష్పలత, లక్ష్మి, జహరుద్దీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంసీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

రాంనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అణచివేతకు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర సమావేశం కార్యదర్శి వి.రాగసుధ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. దేశంలో మహిళలపై రోజురోజుకూ అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. సమావేశంలో సుకన్య, కళావతి, భాగ్యమ్మ, నీల, పుష్ప, సరోజన, శివాణి, ఇందిరా, ప్రేమలత, ఉష, సంగీత పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జ కృష్ణ

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

రాంనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఆమోదింపచేసి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీసీలకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ ఇవ్వాలన్నారు. రాష్ట్రాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోల జనార్ధన్, నందగోపాల్, పి.సుధాకర్, ఉదయ్‌నేత తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న అరవింద్‌కుమార్‌యాదవ్, కరణం సురేష్

రాంనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): దోమలగూడకు చెందిన దారాల కృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండడంతో సీఎం సహాయ నిధి కింద 56 వేల రూపాయల విలువ చేసే చెక్కును యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యసభసభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ ప్రతిపాదించిన నేపథ్యంలో కృష్ణకు సీఎంఆర్ఎఫ్ మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు కరణం సురేష్, నర్సింగ్ ముదిరాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి'

చిక్కడపల్లి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆలిండియా మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీలకురాలు డా. ఎస్తేర్‌రాణి అన్నారు. గాంధీభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 18న సాయంత్రం జరిగే క్రిస్మస్ వేడుకల కరపత్రాన్ని సోమవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్తేర్‌రాణి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. టీపీసీసీ ఆధ్వర్యంలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, క్రైస్తవులు పెద్దఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ వరుణ్‌రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ప్రభువే..

- సుఖీభవ అయ్యప్పసేవా సమాజం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా అన్నదానం
- అయ్యప్ప భక్తుల నుంచి విశేష స్పందన



కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న సుఖీభవ అయ్యప్ప సేవా సమాజం స్వాములు (ఫైల్)

కవాడిగూడ, డిసెంబర్ 16(ఆంధ్రజ్యోతి): లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు గత 14 ఏళ్లుగా సుఖీభవ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. ప్రతీ యేటా డిసెంబర్ 1 నుంచి జనవరి 1వ తేదీ వరకు ఈ కార్యక్రమం చేపడుతున్నారు. అన్న ప్రసాద వితరణకు నగరం నలుమూలల నుంచిఅయ్యప్ప భక్తులు విచ్చేసి పూజలు చేసిన తర్వాత అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. రోజూ 300 మంది అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. నిష్ఠతో కార్యక్రమం చేపడుతుండడంతో అయ్యప్పభక్తులు రోజూ ఇక్కడే బిక్ష స్వీకరిస్తున్నారు. అయ్యప్ప దీక్షబూని వివిధ పనుల మీద బయటకు వెళ్లే వారికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం మంచి అనుకూలంగా ఉంటుంది. 14 ఏళ్లుగా సుఖీభవ అయ్యప్ప సేవా సమాజం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ చైర్మన్ గోల్కొండ గౌతమ్‌కుమార్‌పటేల్, ఆలయ దేవాదాయ శాఖ అధికారి ఈవో సాంబశివరావ్, ఆలయ సిబ్బంది పూర్తిగా సహరించడంతో సేవాసమాజం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి అనిల్‌స్వామి, కామేష్‌స్వామి, జగదీష్ స్వామి, నరేందర్, మహేందర్ స్వాములు తమ సహకారాన్ని అందజేస్తున్నారు.



అయ్యప్పస్వాములకు భోజనాలు వడ్డిస్తున్న స్వాములు

భక్తుల నుంచి ఆదరణ



14 సంవత్సరాలుగా సుఖీభవ అయ్యప్పసేవా సమాజం ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు మంచి స్పందన లభిస్తోంది. నగరం నడిబొడ్డున కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో ఈ కార్యక్రమం చేపట్టడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములు వచ్చి పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణలో భాగస్వాములు అవుతున్నారు. ప్రతీయేటా అయ్యప్ప భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.

\- సాత్విక్ శర్మ, సుఖీభవ అయ్యప్పసేవా సమాజం వ్యవస్థాపకులు

వివిధ రకాల వంటలతో బిక్ష



జంట నగరాల్లోని అయ్యప్ప మాలదారులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి. నిష్ఠతో ఉన్న వారితోనే స్వాములకు సంబంధించిన వివిధ రకాల వంటకాలను తయారు చేయిస్తున్నాం.

\- మణిగండన్ అయ్యర్, సుఖీభవ అయ్యప్పసేవా సమాజం ప్రధాన కార్యదర్శి

అయ్యప్ప భక్తులకు సేవచేయడానికే వితరణ



జంటనగరాల్లోని అయ్యప్పస్వాములకు సేవ చేయడానికే ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. వివిధ పనులు నిర్వహించేవారు అయ్యప్పస్వామి మాలదారులు అన్నప్రసాదం కోసం గతంలో అనేక ఇబ్బందులు పడేవారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

\- మల్కిరెడ్డి ముకుందరెడ్డి, అయ్యప్పసేవా సమాజం ఉపాధ్యక్షుడు

ఆలయాల్లో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ప్రారంభం

చిక్కడపల్లి, డిసెంబర్ 16(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయ స్వామి, ఆర్టీసీ క్రాస్‌రోడ్ లక్ష్మీగణపతి, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం అంగరంగవైభవంగా ధనుర్మాసవైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయమే పాశురాలు చదివి వెండి పొంగళి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నిత్యం పాశురాలు చదివి మూపై రోజులు దీక్షలో ఉంటుంటారు. కాగా సాయంత్రం భక్తులు పెద్దఎత్తున ఆలయానికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. కాగా ఆంజనేయస్వామి, లక్ష్మీగణపతి ఆలయాల్లో కూడా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, అభిషేకాలలో భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఆయా ఆలయాల నిర్వాహకులు దేవనాథం, జానకి సుధాకర్, లక్ష్మారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

కనులపండువగా మహా పడిపూజ



అయ్యప్ప స్వామికి పాలాభిషేకం చేస్తున్న సంపత్

రాంనగర్, డిసెంబరు 16 ఆంధ్రజ్యోతి) : అడిక్‌మెట్ డివిజన్‌లోని రాంనగర్ గుండూ ప్రాంతంలో సోమవారం సంపత్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ, రథోత్సవం కనులపండువగా సాగింది. ఈ పూజా కార్యక్రమానికి ఆచార్య ఆత్రేయ గురుస్వామి ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి భక్తిగీతాలతో ఓం స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో పరిసర ప్రాంతాలు మోరుమ్రోగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.



అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ డివిజన్‌లోని బాపూనగర్‌లో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. బస్తీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినియోగంలోని లేని చేతి పంపులకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు.

● ఆర్థిక సాయం



అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌కు చెందిన దివ్యాంగుడు రాఘవ గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దాసోజు నాగభూషణంచారి, బీజేవైఎం సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

\- అంబర్‌పేట, ఆంధ్రజ్యోతి

టాస్క్‌ల పేరుతో రూ.4.49 లక్షలు కాజేశారు

హైదరాబాద్ సిటీ: ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టి పని చేస్తే ఎక్కువ ఆదాయం వస్తుందని నమ్మించిన సైబర్ నేరగాళ్లు మహిళ నుంచి రూ.4.49 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన మహిళ (40) పార్ట్‌టైం జాబ్‌కోసం ప్రయత్నిస్తుడగా గుర్తుతెలియని వ్యక్తులు తాము పంపిన లింక్‌లు ఒపెన్ చేసి రేటింగ్‌లు ఇస్తే డబ్బులు ఇస్తామన్నారు. టాస్క్ పూర్తి చేసిన ఆమె ఖాతాలో రూ.130 జమ చేశారు. మరో టాస్క్ ఇచ్చి పూర్తిచేసిన తర్వాత రూ.300 పంపారు. ఇలా పలు దఫాలుగా చేసి నమ్మకం వచ్చిన తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో ఆమె పలు దఫాలుగా రూ.4.49 లక్షలు చెల్లించింది. ఈ డబ్బు ఇవ్వాలంటే మరికొంత డబ్బు డిపాజిట్ చేయాలని చెప్పడంతో బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.



ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్‌కు బీఆర్.అంబేడ్కర్ నేషనల్ అవార్డు 2024 లభించింది. న్యూఢిల్లీలో ఈనెల 15వ తేదీన జరిగిన బహుజన సాహిత్య అకాడమి 17వ జాతీయ కాన్ఫరెన్స్ సందర్భంగా బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఆయనకు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కేదాసి మోహన్ సోమవారం విద్యానగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కోసం, బహుజన సాహిత్యం అభివృద్ధికి అందించిన సేవలకు ఈ అవార్డు వచ్చిందన్నారు.

\- రాంనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి)

ఘనంగా ఐఐఆర్ఆర్ వ్యవస్థాపక దినోత్సవం



ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కె.మల్లికార్జునుడు

రాజేంద్రనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) 60వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ త్రిలోచన మహాపాత్ర డాక్టర్ ఎస్‌వీఎస్ శాస్త్రి మెమోరియల్ లెక్చర్ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయం రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు అభినందనీయులు అన్నారు. ఐఐఆర్ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిలో చేస్తున్న కృషి గొప్పదన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్, ఐసీఏఆర్‌కు చెందిన సీడ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డీకే యాదవ, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస రావు, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కే మాథూర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్‌లో చేపడుతున్న పరిశోధనలకు సంబంధించిన పలు పబ్లికేషన్‌లను విడుదల చేశారు.

ఐఐఆర్ఆర్ ఉద్యోగికి బెస్ట్ వర్కర్ అవార్డు

ఐఐఆర్ఆర్‌లో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.మల్లికార్జునుడుకు బెస్ట్ వర్కర్ అవార్డు లభించింది. అవార్డును ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అందుకున్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం



డాక్టర్ షమీమ్ అక్తర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బేర బాలకిషన్, నేతలు

కవాడిగూడ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగంలో పొందుపర్చిన 341 ఆర్టికల్ ప్రకారం పూర్తిగా వ్యతిరేకమని తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక అధ్యక్షులు బేర బాలకిషన్ సోమవారం బూర్గుల రామకృష్ణారావు భవన్‌లోని ఎస్సీల వర్గీవరణ కోసం అధ్యయనం చేయాలని ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బేర బాలకిషన్ మాట్లాడుతూ.. షెడ్యూల్డుకులాల జాబితాలో పొందుపర్చిన సీరియల్ నెం.34లో మాల అని కాకుండా మాల, మాల ఎవరిని ఒకే లైన్‌లో పొందుపర్చారని తెలిపారు. దీని వల్ల మాలలకు నష్టం జరుగుతుందని అన్నారు. చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. కమిషన్ చైర్మన్‌ను కలిసిన వారిలో ఐక్యవేదిక నాయకులు నర్సింగరావు. కిషన్, శివశంకర్, గోరేటి నాగరాజు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం



శరణం అయ్యప్ప సేవా సమితి, పురుషోత్తం వరుణ్ ఆధ్వర్యంలో సోమవారం ముషీరాబాద్‌లో అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్, నిర్వాహకులు వీరాన్న, లక్ష్మీనారాయణ, ధీరజ్‌కుమార్, రాకేష్‌కుమార్, మహేష్, సాయికుమార్, శ్రీనివాస్, హేమంత్ తదతరులు పాల్గొన్నారు

\- ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి

22న మజ్దూర్ మహాసంఘ్ సర్వసభ్యసమావేశం

చిక్కడపల్లి: తెలంగాణ కాంట్రాక్ట్ మజ్దూర్ మహాసంఘ్ (బీఎంఎస్) సర్వసభ్య సమావేశం ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు మహాసంఘ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎం రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని బీఎంఎస్ రాష్ట్ర కార్యాలయం తిలక్‌భవన్ వద్ద విలేకరులతో మాట్లాడారు.

పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే



దయారా మార్కెట్ రోడ్డులో పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోపాల్, జలమండలి డీజీఎం మోహన్‌రాజ్

ముషీరాబాద్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): దయారా మార్కెట్ నుంచి సాగర్‌లాల్ ఆసుపత్రి చౌరస్తా వరకు చేపట్టిన మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ముషీరాబాద్ డివిజన్‌లోని దయారా మార్కెట్‌నుంచి ప్రారంభించిన మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ముఠా గోపాల్ నిర్మాణ పనులు పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మీడియాసెల్ ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, పి శ్రీధర్‌చారి, నాయకులు అరుణ్, ముదిగొండ మురళి, వెంకటేష్, సదా, జలమండలి డీజీఎం మోహన్‌రాజ్, జీహెచ్ఎంసీ డీఈ గీత, జీహెచ్ఎంసీ ఏఈ మురళి. జలమండలి ఏఈ సాయి తదితరులు పాల్గొన్నారు.



రెయిన్‌బో హోం అనాథాశ్రమంలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న అనిల్ థామస్ , బెటినా లంక

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ముషీరాబాద్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమైనవని ఏఐసీసీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ అనిల్ థామస్ అన్నారు. లార్డరస్ ఇండియా నెట్‌వర్క్స్ వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ ఆర్గనైజేషన్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ముషీరాబాద్ కో ఆర్డినేటర్ బెటినా లంక సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ముషీరాబాద్ రెయిన్‌బో హోం అనాథాశ్రమంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ థామస్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి మాట్లాడారు. ఈనెల 21న సాయంత్రం ఎల్‌బీస్టేడియంలో ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి, హాజరవుతారని క్రైస్తవులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బెటినాలంక పేద పిల్లలు, వృద్ధులకు క్రిస్మస్ గిఫ్ట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ రాష్ట్ర చైర్మన్ దీపక్ జాన్, మాజీ అడిషనల్ డిజిపీ బాబురావు, బిషప్ జాన్ పాల్, ఆదంరాజ్, మీసాల జయకుమార్ , సతీష్ విజయ్‌కమార్, విజయ్, చార్లస్ పాల్గొన్నారు.

వాల్మీకినగర్‌లో..

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ వాల్మీకినగర్‌లోని జీసస్ ది డోర్ చర్చిలో సోమవారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పాశం రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కిస్మస్ కేక్ కట్ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముఠా జైసింహ, పాశం రవి, ఎం.రాకేష్‌కుమార్, పున్న సత్యనారాయణ, పాస్టర్లు మదు పాల్గొన్నారు.